Registered No. HSE/49/2016. [Price : Rs.2-00 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13] HYDERABAD, THURSDAY, SEPTEMBER 8, 2016.

# ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 8th September, 2016.

## L.A. BILL NO. 13 OF 2016.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-seventh Year of the Republic of India as follows:-

*Short title and commencement.*

**1.** (1) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2016.

(2) (a) section 2 and section 3 shall come into force at once;

(b) section 4 shall be deemed to have come into force with effect from 14-07-2016;

*Amendment of section 4.*

*Act No. 5 of 2005.*

**2.** In the Principal Act, in section 4, for sub-section (9), the following shall be substituted, namely,-

"(9) Notwithstanding anything contained in this Act, every dealer, running any Restaurant or Eating House or Club or Hotel or a Caterer, by whatever name called, who supplies, indoor or outdoor by way of or as part of any service or in any other manner whatsoever of goods, being food or any other article for human consumption or any drink, where such supply or service is for cash, deferred payment or other valuable consideration, shall pay a tax at the rate of five percent (5%), on the taxable turnover".

Amendment of section 13.

**3.** In the Principal Act, in section 13, in sub-section (5), for clause (h), the following shall be substituted namely,-

"(h) the supply or sale of goods on which a VAT dealer pays tax under sub-section (9) of section 4 of the Act.".

Amendment of Schedule-IV

**4.** In the Principal Act, in Schedule-IV, in entry 39, for sub-entry 15, the following shall be substituted, namely,-

"(15) Transmission apparatus other than apparatus for radio broadcasting or T.V. broadcasting, transmission apparatus incorporating reception apparatus including Cell Phones, Cell Phone Batteries and Cell Phone Battery Chargers; digital still image video cameras".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Value Added Tax (APVAT) Act, 2005 was introduced in the State of Andhra Pradesh with effect from 01.04.2005 to levy and collect taxes on sale of goods.

Government in the Andhra Pradesh Tourism Policy, 2015-2020 spelt out in G.O.Ms. No. 9, VAT&C (T) Dept., Dt. 12-06-2015, has taken a decision to apply 5% VAT rate on the food and drinks supplied in the new Hotels with Three Star and above rating established under the said tourism policy. Since, the present provisions under APVAT Act levy VAT @ 5% on the Hotels below three Star Category and Restaurants with an annual turnover below Rs. 1.50 Cr., the Commissioner of Commercial Taxes in order to avoid multiple tax rates on the food and drinks supplied in Hotels and Restaurants and to bring uniformity among them proposed a uniform tax rate of 5% without input tax credit on the food and drinks supplied in all Hotels and Restaurants by amending sub-section (9) of Section 4 and clause (h) of sub-section (5) of Section 13 of the APVAT Act.

Under the said Act, Cell Phones are taxable @ 5% under the generic head "Transmission apparatus incorporating reception apparatus" in subentry 15 of entry 39 of Schedule-IV. Since Cell Phone Batteries and Cell-Phone Battery Chargers are not covered under the said sub-entry or any other entry in Schedule-IV, they are taxable @ 14.5%. Government, considering the request of the National President, Indian Cellular Association (ICA), New Delhi, have issued a notification in G.O.Ms. No. 307, Revenue (CT-II) Department, Dt. 12-07-2016 reducing the rate of Tax on Cell Phone Batteries and Cell Phone Battery Chargers from 14.5% to 5% on par with Cell Phones by amending sub-entry (15) of entry 39 of Schedule-IV of the APVAT Act, 2005 by exercising the powers conferred by sub-section (1) of Section 79 of the APVAT Act, 2005 (Act No. 5 of 2005).

Sub-section (2) of section 79 of the Andhra Pradesh Value Added Tax Act, 2005 contemplates introduction of a Bill where notification is issued under sub-section (1) of section 79 of the said Act, in the Legislature of the State to give effect to the alteration of the Schedule specified in the notification.

This Bill seeks to give statutory validity to the aforesaid notification as mandated under Section 79(2) of the Andhra Pradesh Value Added Tax Act, 2005, and also to incorporate all the proposed amendments in the enactment.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

## FINANCIAL MEMORANDUM

This Bill seeks to effect certain amendments to the Sections and an entry in the Schedule-IV to the Andhra Pradesh value Added Tax Act, 2005. Among the amendments:-

(1) Levy of uniform tax @ 5% on all Hotels and Restaurants without input tax credit (ITC) results a revenue loss to an extent of Rs 19.00 Cr. per annum; and

(2) Reduction of the rate of Tax on Cell-Phone Batteries and Cell-Phone Battery Chargers from 14.5% to 5%, was estimated to result in a revenue loss of Rs. 10.00 Cr. per annum, approximately.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2016, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU,**
*Minister for Finance & Planning,*
*Commercial Taxes, Legislative Affairs.*

**K. SATYANARAYANA RAO,**
*Secretary to State Legislature (i/c).*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో
2016, సెప్టెంబరు 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2016లోని 13వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజా రాజ్యపు అరవై ఏడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2016 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) (ఎ) 2వ పరిచ్ఛేదము మరియు 3వ పరిచ్ఛేదములు వెంటనే అమలులోనికి వచ్చును;

(బి) 4వ పరిచ్ఛేదము **14-07-2016** నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ప్రధాన చట్టపు 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (9)నకు బదులు, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ. 2005లోని 5వ చట్టము.

"(9) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, ఏ పేరుతో పిలువబడిననూ ఏదేని రెస్టారెంటు లేదా భోజన గృహము లేదా క్లబ్బు లేదా హోటలును నడుపునట్టి ప్రతీ డీలరూ లేదా క్యాటరరు ఇన్‌డోరు లేదా అవుట్ డోరు వర్తక సరళిలో, ఏదేని సేవలోని భాగముగా గాని లేదా ఇతర విధముగా గాని మానవ వినియోగము నిమిత్తము ఆహారముగా ఉపయోగించబడు ఏదేని సరుకును లేదా ఏదేని ఇతర వస్తువు లేదా ఏదేని పానీయమును, నగదుపై లేదా ఆపి ఉంచిన చెల్లింపుపై లేదా ఇతర విలువైన ప్రతిఫలముపై సరఫరా చేయునపుడు, పన్ను చెల్లించదగు టర్నోవరు పై 5 శాతము (5%) రేటు చొప్పున పన్ను చెల్లించదగి ఉండును.".

3. ప్రధాన చట్టము యొక్క 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)లోని ఖండము (హెచ్) నకు బదులు, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 13వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(హెచ్) వ్యాట్ డీలరు, చట్టము యొక్క 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (9) క్రింద సరుకుల సరఫరా లేదా అమ్మకముపై పన్ను చెల్లించవలెను.".

4వ అనుసూచికి సవరణ.

**4.** ప్రధాన చట్టము యొక్క 4వ అనుసూచిలోని 39వ నమోదులో గల, 15వ ఉప-నమోదునకు బదులు, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(15) రేడియో లేదా టి.వి. ప్రసారము కొరకు కానట్టి ట్రాన్సుమిషన్ సాధనములు మరియు సెల్ ఫోన్‌లు, సెల్ ఫోను బ్యాటరీలు, సెల్‌ఫోను బ్యాటరీ ఛార్జర్లతో పాటు రిసెప్షన్ ఉపకరణములు, డిజిటల్ స్టిల్ ఇమేజ్ వీడియో కెమేరాలు చేర్చబడిన ట్రాన్సుమిషన్ సాధనములు.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఏపి వ్యాట్) చట్టము, 2005 సరుకుల అమ్మకముపై పన్ను విధించి, వసూలు చేయుటకు, 01-04-2005 నుండి అమలు అయ్యే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది.

2015-2020 కాలావధికి గాను, ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానంపై, 12-06-2015వ తేదీగల వై.ఏ.టి. మరియు సి.(టి) శాఖ, ఎమ్.ఎస్.నెం. 9 జీ.ఓ.లో ప్రభుత్వం పేర్కొనిన విధంగా ఏర్పాటు చేయబడిన మూడు నక్షత్రాలు ఆ పై బడిన స్థాయిగల కొత్త హోటళ్లలో సరఫరా చేయబడు ఆహారం మరియు పానీయాలపై 5 శాతం పన్ను రేటును వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం క్రింద ప్రస్తుతమున్న నిబంధనలు రూ. 1.50 కోట్లకు తక్కువగా వార్షిక టర్నోవరు కలిగిన మూడు నక్షత్రాల కంటే తక్కువ స్థాయిగల హోటళ్లు మరియు రెస్టారెంట్లపై మాత్రమే 5 శాతం వ్యాట్‌ను విధించడానికి వీలు కలిగిస్తున్నాయి. అందుచేత సదరు చట్టం యొక్క 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (9) మరియు 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) యొక్క ఖండము (హెచ్)లను సవరించడం ద్వారా, హోటళ్లు మరియు రెస్టారెంట్లు అన్నింటిలోను సరఫరా చేయబడు ఆహారం, పానీయాల విషయంలో ఆవశ్యకాలపై పన్ను లేకుండాను, బహువిధాలైన పన్ను రేట్లను తొలగించి వాటిస్థానే ఒకే విధమైన 5 శాతం పన్ను రేటును, వాణిజ్య పన్నుల కమీషనరు ప్రతిపాదించారు.

సదరు చట్టం క్రింద 4వ అనుసూచి యొక్క 39వ నమోదులోని ఉప-నమోదు 15లో గల "ట్రాన్స్‌మిషను సాధనములను పొందుపరుస్తూ రిసెప్షను ఉపకరణములు" అను సాధారణ శీర్షిక క్రింద, సెల్‌ఫోనులు 5 శాతం రేటు చొప్పున పన్ను విధించ బడుతున్నాయి. అయితే, సెల్ ఫోన్ బ్యాటరీలు, సెల్ ఫోన్ బ్యాటరీ ఛార్జర్లు సదరు ఉప నమోదు 15లో గాని, 4వ అనుసూచిలోని ఏ ఇతర నమోదులలోగాని చేర్చబడనందున, వాటిపై 14.5 శాతం రేటు చొప్పున పన్నును విధించడం జరుగుతున్నది. కనుక, కొత్త ఢిల్లీలోని ఇండియన్ సెల్యూలార్ అసోసియేషను (ఐ.సి.ఏ.) జాతీయ అధ్యక్షుని అభ్యర్థనను పరిశీలించి, సదరు చట్టం 79వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) ద్వారా ఒసగబడిన అధికారాలను వినియోగిస్తూ, సదరు ఉప-నమోదు (15)ను సవరించడం ద్వారా, సెల్‌ఫోనులపై గల 5 శాతం పన్ను రేటుకు సమానంగా, సెల్‌ఫోను బ్యాటరీలు, సెల్‌ఫోను బ్యాటరీ ఛార్జర్లపై గల 14.5 శాతం పన్ను రేటును తగ్గించడానికి వీలుగా 12-07-2016వ తేదీగల రెవిన్యూ (సీ.టీ.- II) శాఖ ఎమ్.ఎస్.నెం. 307 జీ.ఓ.లో ప్రభుత్వం ఒక అధిసూచనను జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడినపుడు, ఆ అధిసూచనలో నిర్దిష్ట పరచిన మార్పులు, చేర్పులకు అమలు కలిగించేందుకుగాను ఒక బిల్లును శాసన మండలిలో ప్రవేశ పెట్టడానికి సదరు పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) వీలు కలిగిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద విధించబడినట్టి పైన పేర్కొనిన అధిసూచనకు శాసన మాన్యతను కలిగించి, ప్రతిపాదించబడిన అన్ని సవరణలను, శాసనములో పొందు పరచడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసన వ్యవహారాల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టంలోని పరిచ్ఛేదములకు కొన్ని సవరణలు మరియు IVవ అనుసూచిలో ఒక నమోదును వర్తింపులోకి తీసుకొనిరావాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. సవరణలోని అంశాలు :-

1. ఉత్పాదక పన్ను జమ (ఐటిసి)తో సంబంధం లేకుండా అన్ని హోటళ్లు, రెస్టారెంట్లపై 5శాతం చొప్పున ఏకరీతి పన్నును విధించడం ఫలితంగా సంవత్సరానికి దాదాపు రూ. 19.00 కోట్ల మేరకు ఆదాయంలో నష్టం వస్తుంది.

2. సెల్ ఫోన్ ఛార్జర్లు మరియు సెల్ ఫోన్ బ్యాటరీలపై పన్ను రేటు తగ్గించడం, ఫలితంగా సంవత్సరానికి దాదాపు రూ. 10.00 కోట్లు ఆదాయంలో నష్టం సంభవించవచ్చును.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసన వ్యవహారాల శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2016ను రాష్ట్ర శాసన మండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసన వ్యవహారాల శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Hyderabad.